క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ ఒంగోలు మండల కమిటీ ఎంపిక

ఒంగోలు టౌన్: వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఆ పార్టీ ఒంగోలు మండల కమిటీని పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. పార్టీ మండల ఉపాధ్యక్షులుగా గుత్తికొండ నారపురెడ్డి, జాజుల శ్రీను, జనరల్ సెక్రటరీలుగా అర్తిన హరిబాబు, గార్లపాటి మదన్, పువ్వాడ రామయ్య, అయ్యాల ఏడుకొండలును నియమించారు. కార్యదర్శులుగా డి.మురళి, బిడగుల కృష్ణ, పనమల వెంకట సుబ్బయ్య, వేమన రాంబాబు, వాకా వేణుగోపాల్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా రాయపాటి రాజు, మేడికొండ కోటేష్, డి.వెంకటేశ్వర్లు, మంచు శ్రీనివాసులు, వడ్లమూడి మురళి, చప్పిడి మధు, తమ్మిశెట్టి సాంబయ్య, కొమ్ము నాగేశ్వరరావు, వాలేటి మాధవ, దొడ్డా శేషయ్య, కమ్మ నాగరాజు, పాలేటి శ్రీనివాసులను ఎంపిక చేశారు.

సంతనూతలపాడు మండల కమిటీ..

సంతనూతలపాడు: వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు మండల వైస్ ప్రెసిడెంట్‌లుగా మొలకలపల్లి సుబ్బారావు, కంకిపాటి వెంకటేశ్వరరావు, జనరల్ సెక్రటరీలుగా నువ్వుల శ్రీనివాసరావు, నూతలపాటి సుందరరావు, వడల నారాయణ, సెక్రటరీలుగా నక్క సుబ్బారావు, కొంగర సుబ్బారావు, పాలపర్తి వెంకారెడ్డి, మారెళ్ల రామారావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా షేక్ నన్నేసాహెబ్, తాట్లూరి కోటేశ్వరరావు, గల్లా బ్రహ్మయ్య, దర్శి అంజిబాబు, మర్రిపూడి నాగేశ్వరరావు, పాలపర్తి వెంకారెడ్డి, బొంత వెంకటేశ్వరరావు, రామిశెట్టి కొండలు, గోనుగుంట సురేష్, వాడపల్లి శ్రీనివాసరావు, కుంచాల యానాది, అన్నవరపు హనుమంతరావు, మద్దినేని రామారావు, చల్లా నరేష్, నూకతోటి శేషయ్య, పరసు చిన్న ఆదాం, కరణం దాలినాయుడు, కన్న హరీష్, షేక్ జిలానీ, మర్రిపూడి బోడియ్య, ముద్రగడ్డ బాబులను నియమించినట్లు పార్టీ కార్యాలయం తెలిపింది.

నాగులుప్పలపాడు మండల కమిటీ..

నాగులుప్పలపాడు: వైఎస్సార్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నాగులుప్పలపాడు మండల నూతన కమిటీని ఎంపిక చేసినట్లు కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ తెలిపారు. పార్టీ మండల ఉపాధ్యక్షులుగా కాటూరి ఆదియ్య, గంధ్ర రమణారెడ్డి, జనరల్ సెక్రటరీలుగా జెట్టి శ్రీనివాసరావు, పాలేరు నాగేశ్వరరావు, సెక్రటరీలుగా రాచూరి శ్రీనివాసరావు, కుక్కల గోపిరెడ్డి, గోళ్ల హిట్లర్, అత్తంట ఏసు, పోలినేని వెంకట్రావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా మున్నంగి డేవిడ్, మారెళ్ల భాస్కరరావు, చల్లా కోటిబాబు, పెదపూడి నాగేశ్వరరావు, కుక్కల శ్రీనివాసరెడ్డి, ఉలిచి నాగేశ్వరరావు, కట్టెడ కోటేశ్వరరావు, వై.జగదీష్, ప్రత్తిపాటి ఆదిశేషయ్య, ఎం. నాగేశ్వరరావు, పొలిమేర కృష్ణబాబు, బోడపాటి హరిబాబు, సాదినేని హరిబాబు, ఎద్దల రాఘవేంద్ర, మల్లెల నాగరాజు, షేక్ మాలం సాహెబ్, రాయపూడి శ్రీనివాసరావు, కోడె సుబ్బారావు, మారెళ్ల శ్రీనివాసరావు, షేక్ జానీ, శివ, మెలతోటి సుధాకర్, కొప్పుల నాగేశ్వరరావు, శీలం సురేష్, చప్పిడి శ్రీనివాసరావు, వామనగుంట వెంకట్రావులను నియమించినట్లు ఆయన తెలిపారు.


పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కొత్తపట్నం: కొత్తపట్నం సముద్రతీర ప్రాంతంలోని చోళా రిసార్ట్స్‌లో అర్ధవీడులో 2001లో పదో తరగతి చదివిన వారంతా సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంలో మునిగితేలారు.

పాఠశాలకు రూ.లక్ష విలువైన ఫర్నిచర్ అందజేత



పాఠశాలకు ఫర్నిచర్ బహూకరిస్తున్న గ్రానైట్ మిడ్ వెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బంది

కొత్తపట్నం:

మండలంలోని కె.పల్లెపాలెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు ఆంధ్రప్రదేశ్ గ్రానైట్ మిడ్ వెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ చీమకుర్తి వారు సోమవారం సామగ్రి అందజేశారు. పాఠశాల హెచ్‌ఎం మస్తాన్, ఉపాధ్యాయులు అడిగిన వెంటనే రూ.లక్ష విలువైన 2 ఇనుప బీరువాలు, 2 టేబుళ్లు, 4 ఎస్ టైప్ కుర్చీలు, 6 ప్లాస్టిక్ కుర్చీలు, 7 సీలింగ్ ఫ్యాన్లు, 4 గోడ గడియారాలు బహూకరించారు. కార్యక్రమంలో ఏపీ ఎండీసీ, పీవో శివప్రసాద్‌రెడ్డి, ఏపీ మిడ్‌వెస్ట్ కంపెనీ మేనేజర్ అంబటి శ్రీనివాసరావు, కె.పల్లెపాలెం సర్పంచ్ విశ్వనాథపల్లి ఆనందరావు, ఎంపీటీసీ సభ్యుడు పిన్ని నరసింహారావు, గ్రామ కాపులు సైకం పోతురాజు, తమ్ము వెంకటేశ్వర్లు, సింగోతు వెంకటస్వామి, ఉప సర్పంచ్ నాయుడు వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం మస్తాన్‌రావు, ఉపాధ్యాయులు కొక్కిలగడ్డ సుబ్బారావు, ఎస్‌కే తిరుమలాబి, గ్రామపెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలు కొనసాగించాలి



బైక్ ర్యాలీ అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కేవీపీఎస్ నాయకులు



ఒంగోలు నెల్లూరు బస్టాండు సెంటర్లో నివాళులర్పిస్తున్న సీఐటీయూ నాయకులు



కొత్తపట్నంలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ప్రజలు

- పలువురు వక్తల పిలుపు
- ఒంగోలు నగరంలో ఘనంగా జయంతి వేడుకలు

ఒంగోలు సిటీ: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలు కొనసాగించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఆయన జయంతి సందర్భంగా సోమవారం ఒంగోలు నగరంలో పలు సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఒంగోలు సంతపేటలోని డీఆర్‌ఆర్‌ఎం మున్సిపల్ హైస్కూల్లో మూడు రోజులుగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. జై భీమ్ ఫౌండేషన్ సెక్రటరీ చిక్కాల కిరణ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఒంగోలు టూటౌన్ సీఐ మేడ శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. సూర్యశ్రీ ట్రస్ట్ వ్యవస్థాపకుడు మండవ మురళీకృష్ణతో కలిసి విజేతలకు బహుమతులు అందజేశారు. మానవత సేవా సంస్థ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు మాట్లాడుతూ కబడ్డీ, వాలీబాల్, కర్రసాము, విలువిద్య, క్రికెట్ తదితర పోటీల్లో 400 మంది విద్యార్థులు, యువకులు పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ నాగేంద్ర వదన్, అసిస్ట్ డిప్యూటీ డైరెక్టర్ వడ్డెంపూడి సుజాతరావు, సినీనటుడు, బీసీ సమైక్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు దన్నారపు మస్తాన్‌రావు, సూర్య శ్రీ ట్రస్ట్ సెక్రటరీ షేక్ సర్దార్, ఏజే సొల్యూషన్ డైరెక్టర్ ప్రియా, పర్రె వెంకట్రావు, వై.మల్లికార్జునరావు, పీఈటీ టీచర్ అశోక్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేరెడ్డిపాలెం అంబేడ్కర్‌నగర్‌లో...

ఒంగోలు మండల పరిధిలోని సర్వేరెడ్డిపాలెం గ్రామంలో అంబేడ్కర్ నగర్‌లో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్స్ ఐడియాలజీ అసోసియేషన్ సర్వేరెడ్డిపాలెం సంఘం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ భాగ్యలక్ష్మి, విద్యార్థులు, గ్రామ పెద్దలు, ఉద్యోగస్తులు పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో...

ఒంగోలులోని ప్రకాశం భవనం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు చిన్నపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర దళిత ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు ఈదర విజయభాను, రాము, సునీల్, పోల్రాజు తదితరులు పాల్గొన్నారు. ఒంగోలులోని ఆర్‌జీయూకేటీ ఐఐటీ రావ్ అండ్ నాయుడు క్యాంపస్‌లో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. డైరెక్టర్ డాక్టర్ భాస్కర్ పటేల్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎన్.చంద్రశేఖర్, డీన్ అకడమిక్స్ ఎం.రూపస్ కుమార్, అసోసియేట్ డీన్ సోషల్ వెల్ఫేర్ తుల్లిబిల్లి శ్రీకాంత్, మాధవీలత, అసోసియేట్ డీన్ ఆఫ్ అకడమిక్స్ కోటేశ్వరరావు, వివిధ విభాగాల అధ్యాపక సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

మహిళా హక్కుల ప్రదాత.. అంబేడ్కర్...

మహిళల హక్కుల ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎంఈఓల సంఘ జిల్లా అధ్యక్షుడు బి.నాగేంద్ర వదన్ అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్థానిక బాలికల వసతి గృహంలో సోమవారం వివిధ రకాల పోటీలు నిర్వహించారు. జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కర్ర దేవసహాయం అధ్యక్షత వహించగా, విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్



నివాళులర్పిస్తున్న ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు



హెచ్‌సీఎం కాలేజీ వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

పోటీలు నిర్వహించి నగదు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా రూ.5 వేలు, రెండో బహుమతిగా రూ.3 వేలు, మూడో బహుమతిగా రూ.2 వేల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పర్రె వెంకటరావు, ఒంగోలు మండల విద్యాశాఖ అధికారి తిరుపతి కిషోర్‌బాబు, మద్దిపాడు మండల విద్యాశాఖ అధికారి మెడబలిమి శ్రీనివాసరావు, గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రాతికింద కోటేశ్వరరావు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ కొప్పోలు స్వప్నలత, బి.శిరీష, బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు మద్దిరాల శరత్ చంద్రబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏల్చూరి మాధవరావు, జిల్లా నాయకులు జగన్నాథం ప్రసాదరావు, ఏల్చూరి భాగ్యం, గంటెనపల్లి శ్రీనివాసులు, పల్లె కృష్ణమూర్తి, పావళ్ల రాచయ్య, గాలిమోటు భాస్కరరావు, చెక్క కోటేశ్వరరావు, నన్నేసాని భాస్కరరావు, కొండమూరి కొండలరాయుడు, కొప్పోలు కిషోర్ కుమార్, మిడసల కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

దళిత హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో...

ఒంగోలు వన్‌టౌన్: దళిత హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. సంఘ నాయకుడు చప్పిడి రవిశంకర్, ఎస్‌కే జిలానీ, కె.ఏసుదాసు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ ఆధ్వర్యంలో...

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక అన్నవరప్పాడులోని యూనియన్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఏఈ మాకినేని హరిబాబు పూలమాలలు వేసి మాట్లాడారు. యూనియన్ అధ్యక్షుడు రాచగర్ల సంజీవరావు, నాయకులు డి.మనోహర్, జయకరరావు, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపట్నం మండలంలో...

కొత్తపట్నం: మండలంలోని అన్ని గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో సోమవారం అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కొత్తపట్నంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొత్తపట్నం హరిజనవాడ అంబేడ్కర్ విగ్రహానికి, పాదర్తి, బీరంగుంట, అల్లూరు బస్టాండ్ సెంటర్, వజ్జిరెడ్డిపాలెం, రాజుపాలెం, మడనూరు ఎస్సీకాలనీ, సంకువారిగుంట పాత, కొత్త కాలనీలో ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువజన సంఘాల ఐక్యవేదిక కన్వీనర్, అల్లూరు ఎంపీటీసీ సభ్యుడు మిట్నసల శాంతారావు, బాలకోటేశ్వరరావు, ఏడుకొండలు, రవికుమార్, శ్రీనివాసరావు, కట్టా శేఖర్, దోనేపూడి రవి, జజ్జర శ్రీను, బి.శ్రీనివాస్, జజ్జర ఏడుకొండలు, బ్రహ్మయ్య, గద్దం అమృతపాణి, సంకువారిగుంట సర్పంచ్ కసుకుర్తి సుబ్బరత్నమ్మ, సొసైటీ అధ్యక్షుడు దుగ్గిరాల విజయకుమార్, చక్కా సురేంద్ర, లీలామోహన్, కె.వెంకట్రావు, ఏ.రోశయ్య, ఏసురత్నం, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

సమసమాజ నిర్మాణమే అంబేడ్కర్ లక్ష్యం

ఒంగోలు టౌన్: దేశంలోని అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించడం ద్వారా సమసమాజ నిర్మాణానికి కలలుగన్న బాబా సాహెబ్ అంబేడ్కర్ భవిష్యత్ తరాలకు మార్గదర్శకుడిగా నిలిచారని గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుబ్బారావు కొనియాడారు. స్థానిక కొప్పోలులోని రాజీవ్ గృహకల్ప కాలనీలో ఐక్యవేదిక కార్యాలయంలో సోమవారం అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముస్లిం మైనారిటీ నాయకులు ఎస్‌కే వలి, దళిత నాయకులు మహేంద్రబాబు, సుధీర్ కుమార్, దేవరకొండ కోటేశ్వరరావు, మహిళా నాయకులు రేణుకాదేవి, ప్రసన్న, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం...

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ సీఐటీయూ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. నగరంలోని వివిధ డివిజన్లలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. నెల్లూరు బస్టాండు నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు, టి.మహేష్, కొర్నిపాటి శ్రీనివాసరావు, భారతి కుమారి, విజయమ్మ, ఇశ్రాయిలు, జి.నరసింహ తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ నిర్వహించిన కేవీపీఎస్...

అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని కేవీపీఎస్ ఆధ్వర్యంలో సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. నగరంలోని ఎల్బీజీ భవనం నుంచి కలెక్టరేట్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం వరకు మతోన్మాదాన్ని వ్యతిరేకించండి, దళితులపై దాడులను అరికట్టాలని నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురాం, సీపీఎం నాయకులు జీవీ కొండారెడ్డి, శేషయ్య, బాలకోటయ్య, కేఎఫ్ బాబు, కె.రమాదేవి, సీహెచ్ వినోద్, వీరాస్వామి, జి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంఘాల నివాళులు..

పాలకులు రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు చేయలేకపోవడంతో రాజ్యాంగ సభ అనుకున్న లక్ష్యాలను సాధించలేకపోయిందని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు విమర్శించారు. ఒంగోలులోని హెచ్‌సీఎం సెంటర్లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఓపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షుడు చావల సుధాకర్, భీమవరపు సుబ్బారావు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం...

మతోన్మాద పాలకుల నుంచి భారత రాజ్యాంగ మౌలిక లక్ష్యాలను కాపాడుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నెరుసుల వెంకటేశ్వర్లు, కంకణాల ఆంజనేయులు పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక హెచ్‌సీఎం కాలేజీ ఎదురుగా ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి సోమవారం నివాళులర్పించి మాట్లాడారు. పలువురు వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

దార్శనికుడు.. అంబేడ్కర్

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సూర్యకల్యాణ్ చక్రవర్తి

ఒంగోలు సిటీ: అంబేడ్కర్ గొప్ప దార్శనికుడని, భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ సేవ చేసిన గొప్ప మహనీయుడని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ నిడమానూరి సూర్యకల్యాణ్ చక్రవర్తి కొనియాడారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా సోమవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం రాత్రి ఒంగోలు గాంధీనగర్‌లోని అంబేడ్కర్ విగ్రహాలను శుద్ధిచేసి క్యాండిల్ ప్రదర్శనతో నివాళులర్పించారు. సోమవారం ఒంగోలు నగరంలోని వెంకటేశ్వరకాలనీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సూర్యకల్యాణ్ చక్రవర్తి పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిఒక్కరితో ప్రమాణం చేయించారు. అంబేడ్కర్ గొప్పతనాన్ని తెలియజేశారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేడ్కర్ కృషి అమోఘమన్నారు. అంబేడ్కర్ ఆశయాలను బీజేపీ ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. అనంతరం కర్నూలు రోడ్డులోని ఉమామనోవికాస కేంద్రాన్ని సందర్శించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అక్కడి విద్యార్థులతో గడిపి వారికి స్వయంగా వడ్డించి సిబ్బంది అవసరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఒంగోలు అసెంబ్లీ-5 బీజేపీ మండల అధ్యక్షుడు గరికపాటి వంశీకృష్ణ, బూత్ అధ్యక్షురాలు తేలుకుట్ల లక్ష్మి, బీజేపీ నియోజకవర్గ స్థాయి నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ సూర్యకళ్యాణ్ చక్రవర్తి

ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఘనంగా అంబేడ్కర్ జయంతి

ఒంగోలు సిటీ: ఒంగోలులోని మంగమూరు రోడ్డులో ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకంలో భాగంగా నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ వై.సత్యనారాయణరెడ్డి పాల్గొని మాట్లాడుతూ నవ భారత రాజ్యాంగ నిర్మాతగా, జాతీయ నాయకుడిగా, దళితుల పాలిట పెన్నిధిగా దేశ చరిత్ర పుటలలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న మహామనిషి అంబేడ్కర్ అని కొనియాడారు. నెహ్రూ యువకేంద్రం ప్రోగ్రాం అధికారి కమల్‌సా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి టి.రాజేంద్రబాబు, పి.రవితేజ, పి.నీలిమ, ఎస్కే నిరూషా, అధ్యాపకులు వై.పూర్ణచంద్రరావు, ఆర్.జోసఫ్, నాగరాజు, అధ్యాపకేతర సిబ్బంది, వైస్ ప్రిన్సిపాల్ టి.రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్ఎస్ఎన్ కళాశాల డైరెక్టర్ సత్యన్నారాయణరెడ్డి

వాడవాడలా జైభీం నినాదాలు

నాగులుప్పలపాడు: విజ్ఞానానికి ప్రతీక, విశ్వం మెచ్చిన మహా నాయకుడు భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్..అని మండల పరిషత్ అధ్యక్షులు నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి అన్నారు. అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం మండల వ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించిన క్రమంలో నిడమానూరు సాంఘిక సంక్షేమ వసతి గృహంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ దంపతులు అంజమ్మ కృష్ణారెడ్డి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. నాగులుప్పలపాడు కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి బీజేపీ నాయకులు, పొగాకు బోర్డు డైరెక్టర్ పొద వరప్రసాద్ నివాళులర్పించారు. ఉప్పుగుండూరులో వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు మాదాసు రాంబాబు, గ్రామ సర్పంచ్ జయమ్మ వెంకటేశ్వర్లు నాయకులతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. వినోదరాయునిపాలెం, చీర్వానుప్పలపాడు పంచాయతీల్లో నిర్వహించిన వేడుకల్లో సర్పంచ్‌లు ఘట్టమనేని అశోక్, మేడికొండ చెన్నమ్మ మురళి సిబ్బందితో కలిసి నివాళులర్పించారు. ఉప్పుగుండూరులో అంబేడ్కర్ యువత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. ఒమ్మెవరంలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించారు. చదలవాడ, నిడమానూరుతో పాటు మండల వ్యాప్తంగా అంబేడ్కర్ జయంతి వేడుకల్లో గ్రామస్తులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు: సమానత్వం, లౌకికతత్వం, కుల నిర్మూలన లక్ష్యాల సాధన కోసం అంబేడ్కర్ తన జీవితాంతం పోరాడారని వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు అన్నారు. మంగమూరు అంబేడ్కర్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 134వ జయంతిలో భాగంగా ముందుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ 1906 లో మెట్రిక్యులేషన్ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన ఆయన దేశదేశాల్లో అనేక డిగ్రీలు, డాక్టరేట్లు పొందారని తెలిపారు. అంటరాని కులంలో పుట్టి అత్యున్నతమైన విద్యనభ్యసించి దేశాభ్యున్నతికి తన యావత్ జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. అట్టడుగు వర్గాలకు, సమాజ అభివృద్ధికి ఆటంకంగా ఉందని 1927లో మనుధర్మ శాస్త్రాన్ని బహిరంగంగా దగ్ధం చేశారని గుర్తు చేశారు. కార్యక్రమానికి అంబేడ్కర్ యూత్ ఫోర్స్ నాయకులు పైడి హనుమంతరావు అధ్యక్షత వహించారు. కంకణాల సురేష్, జంగం కోటేశ్వరరావు, కసుకుర్తి శివ, ఎం.నారాయణ, గోగుల నాని, తిప్పాబత్తిన ప్రవీణ్, డి.చెన్నకృష్ణ, కె.బ్రహ్మయ్య పాల్గొన్నారు

వివిధ సంఘాల ఆధ్వర్యంలో..

సంతనూతలపాడు: అంబేడ్కర్ జయంతి వేడుకల్లో భాగంగా సోమవారం స్థానిక అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్లో జరిగిన కార్యక్రమంలో అంబేడ్కర్ విగ్రహం, చిత్రపటానికి వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, సర్పంచ్ దర్శి నాగమణి, ఎంపీపీ బుడంగుంట విజయలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంబేడ్కర్ విగ్రహానికి సర్పంచ్ దర్శి నాగమణి అధ్యక్షతన గజమాలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తన్నీరు రాగమ్మ, కో ఆప్షన్ సభ్యులు షేక్ రహంతుల్లా, మాజీ సొసైటీ అధ్యక్షుడు దుంపా యల్లమందారెడ్డి, అంబేడ్కర్ సంఘ నాయకులు దమ్మాల శ్రీనివాసరావు, దాసరి ప్రకాశం, దర్శి ప్రేమ్‌చంద్, మార్పుడి బోడయ్య, రమేష, ఎం. రామాంజనేయులు, బీసీ సంఘ నాయకులు కె.నాగ ఆంజనేయులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

సంతనూతలపాడు మండలం పేర్నమిట్టలో బీజేపీపీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు బాలినేని కళ్యాణ్ రెడ్డి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నాయకులు దేసు రాంబాబు, బాలినేని చెంచురెడ్డి, మిడసల మహేంద్ర, శేషయ్య, కాసిం, నరేష్, వీర శేఖర్‌రెడ్డి, రమణ, సురేషు, దేవేంద్రలు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ అభ్యున్నతికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చేసిన సేవలను ప్రతి ఒక్క విద్యార్థి ఆదర్శంగా తీసుకొని ముందుకు కొనసాగాలని జిల్లా పరిషత్ సీఈవో బి.చిరంజీవి కోరారు. సంతనూతలపాడులోని ఎస్సీ హాస్టల్లో సోమవారం జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సంతనూతపాడు మండల పరిషత్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీడీవో డి.సురేష్‌బాబు, ఎంపీపీ బుడంగుంట విజయ, సంతనూతలపాడు సర్పంచి దర్శి నాగమణి, వైస్ ఎంపీపీ తన్నీరు రాగమ్మ, మండల పరిషత్ సిబ్బంది పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి అధ్యక్షతన కార్యాలయం సిబ్బంది అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

మద్దిపాడు: మండలంలోని అన్ని గ్రామాల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, డీఆర్డీఏ పీడీ నారాయణరావుతో కలిసి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం స్థానిక కళా కేంద్రం వద్ద ఉన్న విగ్రహానికి పార్టీ నాయకులు, ఎంపీటీసీలు సర్పంచ్‌లతో కలిసి వెళ్లి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి ఎస్సీ హాస్టల్ వద్దకు వెళ్లి అక్కడ విద్యార్థులతో కలిసి బాబా సాహెబ్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. డీఆర్డీఏ పీడీ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు అంబేడ్కర్ ఆశయాలు పాటిస్తూ ఉన్నత స్థానాలు ఎదగాలని ఆకాంక్షించారు. పేద, బడుగు బలహీన వర్గాల కోసం భారత రాజ్యాంగంలో అనేక సూత్రాలు పొందుపరిచిన అంబేడ్కర్‌ను అనునిత్యం స్మరించుకోవాలన్నారు. ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ రూపొందించిన భారత రాజ్యాంగ సూత్రాలతో పలువురు పేద బడుగు బలహీన వర్గాల వారు లబ్ధి పొందారన్నారు. ఎంపీడీవో డీవీఎస్ ప్రసాద్, వాకా కోటిరెడ్డి, మోరబోయిన సంజీవరావు, గుడ్డపాతల రవి, మంద చిన్న, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకటరావు, బొమ్మల దేవదాసు, నాదెండ్ల మహేష్, దేవరపల్లి గంగిరెడ్డి, మజీద్ మాస్టర్, సంధ్య, రజని, ఏకుల ఏడుకొండలు, శశి, రామాంజనేయులు, గద్దె జాలయ్య, సిద్దయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు, పలువురు కార్యకర్తలు, టీడీపీ మండల అధ్యక్షుడు జయంత్‌బాబు, రెబ్బవరపు ప్రభాకర్, శ్రీరామ్మూర్తి, అనిల్ పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా జై భీమ్ సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

చీమకుర్తి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకమని జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు, చీమకుర్తి సీఐ ఎం.సుబ్బారావు అన్నారు. సోమవారం చీమకుర్తిలో వేర్వేరుగా జరిగిన పలు కార్యక్రమాల్లో పలు సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నివాళులర్పించారు. పోలీస్‌స్టేషన్ వద్ద, తహసీల్దార్ కార్యాలయం వద్ద, చీమకుర్తి అంబేడ్కర్ నగర్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయన చేసిన త్యాగాలు కొనియాడారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావుతో పాటు కౌన్సిలర్‌లు పాటిబండ్ల గంగయ్య, తప్పెట బాబూరావు, భీమన వెంకట్రావు, పాదిలి కాశయ్య, సోమా శేషాద్రి, బడే అయ్యపరెడ్డి, తెల్లమేకల గాంధీ, షేక్ ఖాదర్‌బాషా, పిన్నిక శ్రీనివాసరావులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొని నివాళులర్పించారు. ఎస్సీ ఎంప్లాయీస్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఐ ఎం.సుబ్బారావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్సీ ఉద్యోగుల సంఘం నాయకులు బండ్ల డేవిడ్ దాసరి హనుమంతు, వేమా శేషు, చావబత్తిన బ్రహ్మయ్య, జి.ప్రతాప్, బత్తుల అర్జున్, తుమ్మా ప్రభాకర్, మట్టిగుంట రామాంజులు, వేమా బాలకోటేశ్వరరావు పాల్గొన్నారు. అంబేడ్కర్ నగర్‌లో కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుడ్డు వెంకట్రావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్‌ల ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంఆర్పీఎస్, ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో ఆయా సంఘాల నాయకులు బొంతా ఏసుదాస్, పాటిబండ్ల జక్రయ్య, జడ విజయకుమార్, చిట్టిబాబు పాల్గొన్నారు.

చీమకుర్తి రూరల్: మండలంలోని మంచికలపాడులో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు సర్పంచ్ పెరికల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం హరిజనవాడలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు లక్ష్మీనారాయణ, జడ రాజు, మరియదాసు పాల్గొన్నారు. కూనంనేనివారిపాలెంలో సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బోడ్డపాటి చెంచారావు గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేయగా సీపీఎం నాయకులు ప్రారంభించారు. సీపీఎం నాయకులు జాలా అంజయ్య, పాత్సూరు సురేష్, మాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.



సంతనూతలపాడు: అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



నాగులుప్పలపాడు: అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎంపీపీ అంజమ్మ కృష్ణారెడ్డి



చీమకుర్తి వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ, కౌన్సిలర్లు



మద్దిపాడు: నివాళులర్పిస్తున్న ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, డీఆర్‌డీఏ పీడీ నారాయణరావు